

# శ్రీరామనామం శిరసా నమామి!

**మా**నవుని జీవితమే రామాయణము. జీవితమును, ఒడుదుడుకులు లేకుండా సాగించుటకు ఆవశ్యకములైన మూల సూత్రములు ఇందు ప్రతిపాదించబడినవి. మానవుడు జీవించుటకు విషయానుభవము, ధనము ఆవశ్యకములే కాని వాని భోగమునే ప్రధానముగా భావించి, జీవించుచో మానవునికి పశువుకినీ భేదముండదు. ఆహారము, భయము, నిద్ర, మైధునము, పశువులకును, మనుష్యులకును సమానములే. బుద్ధి, వాక్కు అనునవి మనుజునికి ఒక్కనికే లభించిన వరములు. వానిలో తెలిసికొన దగుదానిని తెలిసికొని, నాచే అనుభవింపబడునది అంతయును పరమాత్మదే. వానికి చెందనిది, వానియందు ఆధారపడనిది ఏ ఒక్కటియును లేదు–అని గ్రహించి నాది అనుకొనుదానని వానిదిగా తెలిసికొని, వదలి వాని ప్రీతికొరకై వానికి చెందినవాడుగా మాత్రము అనుభవించుచుండుట త్యాగం. ఇట్టి త్యాగము లేక తానే తన కొఱకే అనుభవించుచున్నానని తగులుపడియుండుట. పాశవికత. అందుచే కేవల భోగమును త్యాగముతో అనుభవింపవలెనని "తేన త్యక్తేన భుంజీథాః" అని ఈశావాస్యోపనిషత్తు చెప్పుచున్నది. ఈ విషయమునే రామచరితము నిరూపించుచున్నది. రామకథ త్యాగముతో ప్రారంభమై, త్యాగముతో అంతమైనది. అన్నిటికంటె విడచుటకు కష్టమైనది ఐశ్వర్యము, ప్రియురాలు. రాముడు మొదట రాజ్యమును వదలినాడు. చివరకు ప్రేమించిన భార్యనే వదలినాడు. మధ్యలో భోగములు అనుభవించినాడు. త్యాగముతో కలిసిన భోగమునే మానవుడు అనుభవింపవలెను. కానీ కేవల భోగము మానవునకు తగదని ఉపదేశించాడు.

మానవుని జీవితములో ధర్మము, అర్థము, కామము అనునవి మూడును సాధింపదగిన పురుషార్థములు. అందు ధర్మము ప్రధానము కాని, దానికంటే అర్థకామములు ఇష్టములైయుండును. ధర్మముతో సంబంధములేని అర్థకామ ములు అనర్థహేతువులు. అందుకే ధర్మబద్ధముగ అర్థమును, కామమును ఉపయోగించుకొనవలెనని శ్రీరాముడు తన నడివడిచే నిరూపించెను. శ్రీరామునకు పట్టాభిషేకము చేసెదనని దశరథుడు సభలో ప్రకటించి, రామునితో చెప్పెను. కాని కైకేయి ఆ విషయమెఱింగి వెనుక తన కిచ్చెదనినిన రెండు వరములను ఇమ్మని కోరెను. దశరథుడు ధర్మమునకు కట్టుబడి సత్యమును మీరలేక యూరకుండెను. రాముడు రాజ్యమును వదలి అరణ్యమునకు ఏగెదనని అంగీకరించెను కాని లక్ష్మణుడు మాత్రము రామునియందు భక్తిచే తీవ్రముగా తండ్రిని విమర్శించెను. అప్పుడు శ్రీరాముడు తండ్రి పలికిన "సత్యవాక్యమును పాలించుట" పుత్రధర్మమనెను, రాజు, తండ్రి, గురువు, వృద్ధుడు అయిన దశరథుని మాట వినుటయే కర్తవ్యమనియు చెప్పెను. అప్పుడు అర్థకామములకంటె ధర్మము గొప్పదని అనెను.

**ధర్మార్థ కామాః ఖలు తాత! లోకే సమీక్షితా ధర్మఫలోదయేషు**
**ధర్మోయతస్స్యాత్ తదుపక్రమేత యేతత్రసర్వేస్స్యుసన్నవిష్టాః**అయో21–56

ధర్మార్థకామములు మూడును ధర్మబద్ధముగా ఆచరించినాడు. ధర్మంఫలమునే ఒసంగును. అట్లు ధర్మఫలములు ఒసంగని కేవలం అర్థ కామములు అర్జింపరాదు. ధర్మము ఎటువైపున ఉన్న, దానినే ఆచరింపవలెను. ధర్మమునే ఆచరించుచున్నవాడు ఆ ధర్మమే అర్థమును, కామమును కూడ సమకూర్చును. ఎట్లనని, "భార్యేవ వశ్యా అభిమతా సుపుత్రా" (అయో 21–56) ధర్మబద్ధముగా వివాహమాడిన భార్య ధర్మమును ఆచరించుటలో తోడుపడి ధర్మమును సమకూర్చును. వానికి అనుకూలమై ప్రియురాలై కామమును తీర్చును. యోగ్యుడను పుత్రుని కని అర్థమును ఆర్జింపజేయును. అట్లే ధర్మము ఒక్కదానినే ఆచరించినను అర్థకామములు తమంత తామే నెరవేరును. అట్లు కాక అర్థమునకే ఆశపడి ధర్మమును వీడినచో "ద్వేషో భవత్యర్థపరోహిలోకే" (అయో. 21–57) లోకము యొక్క ద్వేషమునకు గురియగును. ధర్మమును వీడి కామమును అనుభవించినచో "కామాత్మతా ఖల్వసిన ప్రశస్తా" (అయో. 2–57) లోకము యొక్క నిందను పొందును. అందుచే ధర్మబద్ధము కాని అర్థము లోకుల ద్వేషమును, ధర్మబద్ధము కాని కామము లోకుల దూషణమును కొని తెచ్చును. అందుచే మనము ధర్మమునే ఆశ్రయించి రాజ్యమును వీడి వనమునకు ఏగుదుమని లక్ష్మణుని శ్రీరాముడు అంగీకరింపచేసెను. ధర్మము నకు విరుద్ధముగ భరతునకు రాజ్యము కావలెనని కోరిన కైక లోకులందఱచే శత్రువుగ భావింపబడి పగకు గురిఅయెను. అట్లే ధర్మవిరుద్ధమగు కామమును అనుభవింపవలెనని ప్రయత్నించిన రావణుడు లోకులందరినిందను పొందెను. ధర్మబద్ధుడై రాజ్యము వీడిన రాముడు మరల రాజ్యమును పొంది భార్యతో హాయిగా ఉండెను. కావున అర్థ కామములను మాత్రమే సేవింపరాదు. ధర్మబద్ధములగు అర్థకామములనే ఆదరింపవలెనని శ్రీరాముడు తన నడవడిచే నిరూపించెను.

**"అసంకల్పిత మేవేహ యదకస్మాత్ ప్రవర్తతే**
**నివర్త్యారంభ మారబ్ధం నను దైవస్య కర్మతత్." అయో. 22–24**

"అనుకొనిన పని ఆగిపోయి, అనుకొనని విధముగా హఠాత్తుగా జరుగుటయే దైవము యొక్క పని." ఇది కైకది కాదు – అని లక్ష్మణునికి బోధించెను. కాని లక్ష్మణుడు,

**"విక్లబో ధైర్యహీన యః సదైవ మనువర్తతే**
**వీరా స్సంభావితాత్మానోన దైవం పర్యుపాసతే". అయో. 23–20**

"చేతకానివాడు, పిరికివాడు దైవమును అనుసరించియుండును. కాని వీరులమైన మనము కాదు. నేను ఆ దైవమును పరాక్రమముతో నివర్తింప చేయుదును" అని ఆవేశపడెను. అప్పుడు శ్రీరాముడు, "నాయనా! దైవము కనబడునది కాదు, దాని ఫలితము మాత్రమే కనపడును. లాభము, నష్టము, జయము, అపజయము మున్నగు ఫలములచే దానివెనుక దైవము కారణముగా నున్నదని తెలియుచుండును. అట్లు పట్టువడని, కనబడని దైవముతో నీవేమి యుద్ధము చేయుదువు? విరమింపుము. దైవమును అనుసరించుటయే మేలు" అని బోధించెను.

ఒక కార్యము సిద్ధించుటకు దైవపౌరుషములు రెండును అనుకూలింపవలెను కాని, కేవల పౌరుషము చాలదు. దశరథుడు శ్రీరాముని పట్టాభిషేకమునకు ప్రజల అనుమతి పొందెను. మంత్రుల అంగీకారము సంపాదించెను. వసిష్ఠుని సమ్మతిని పొందెను. పురుష ప్రయత్న లోపము లేదు. కాని పట్టాభిషేకము కాలేదు. కారణము దైవమే. అట్లే భరతునకు పట్టాభి షేకము చేయ కైక కోరెను. శ్రీరాముడు అంగీకరించి రాజ్యమును విడచి అడవుల కేగెను. దశరథుడు ఎటులనో సమ్మతించెను. కాని పట్టాభిషేకము కాలేదు. కారణము దైవమే. దీనిచే జీవితమున పౌరుషము మాత్రమే కార్యకారి కాదనియు దైవపౌరుష సమన్వయము అవశ్యకమనియు తెలియుచున్నది.

ఇట్లు శ్రీమద్రామాయణము మానవ జీవితమున త్యాగ, భోగ సమన్వయమును, ధర్మార్థ కామ సమన్వయమును, దైవ పౌరుష సమన్వయమును అవశ్యకములని నిరూపించిన ధర్మకావ్యం. **– శ్రీభాష్యం అప్పలాచార్యస్వామి**





శ్రీ వేంకట విభుడు!

### రామస్మరణం ధన్యోపాయం



**రా**మచంద్రుడితడు రఘువీరుడు
**కామితఫలములియ్యకలిగెనందరికి**
**గౌతము భార్యపాలిటి కామధేనువితడు**
**ఘాతల కౌశికుపాలి కల్పవృక్షము**
**సీతాదేవి పాలిటి చింతామణి ఇతడు**
**ఈతడు దాసులపాలి ఇహపరదైవము**
**పరమసుగ్రీవుపాలి పరమబంధుడీతడు**
**సరిహనుమంతు పాలి సామ్రాజ్యము**
**నిరతి విభిషణుని పాలి నిధానము ఈతడు**
**గరిమ జనకుపాలి ఘనపారిజాతము**
**తలప శబరిపాలితత్త్వపు రహస్యము**
**అలరిగుహుని పాలి ఆదిమూలము**
**కలడన్నవారి పాలి కన్నులెదుట మూరితి**
**వెలయ శ్రీ వేంకటాద్రివిభుడు**

– భావగర్భితంగా భక్తిభావము నంతరతము చేసి అంతరంగమును పులకింపచేసెడి వాగ్గేయకారుడే అన్నమయ.

శ్రీ మద్రాయాణమును ఒక్క గీతంలో అన్నమయ్య సూక్ష్మీకరించి చెప్పడం మెంతగా ఒప్పెనో?

రాముని చరితమును వ్యాసభగవానుడు మలచిన విశిష్టం.

**ఆధ్మాత్మ రామాయణ విశేషం!**
**శుద్ధ బ్రహ్మ పరాత్పర రామా!**
**రామో రాజమణి స్సదా విజయతే రామం రామేశం భజే**
**రామేణాభిహతీ నిశాచరచమూః రామాయ తస్మై నమః!**



# రామచంద్రుడితడూ – శ్రీ వేంకటాద్రివిభుడు

**రామాన్నాస్తి పరాయణం పరతరం రామస్య దాసోఽ స్మృహం**
**రామే చిత్తలయః సదా భవతుమే భోరామమాముద్ధం!!**

–రామా! శ్రీరామా, శుద్ధ పరబ్రహ్మ పరాత్పర రామా! రాజులలో ఉన్నతుడవైన శ్రీరామా! సదా నీవు జయమే పొందుదువయా! రమా ప్రభూ అహరహమూ నిన్నే భజింతునయా! 'రాత్రించరులైన రాక్షసులను సంహరించిన శ్రీరామా! నీకు నమస్కారం. 'రామ' బీజాక్షర పరనామం, ఇహపరమైనది ఇంకొకటి లేదు. అలాటి పరంధాముడైన శ్రీరామునికి చరణదాసుడను. నా చిత్తము శ్రీ రాముని యందే లీనమగు గాక – శ్రీరామచంద్రా నన్ను ఉద్ధరించుమయ్యా పునర్జన్మనిచ్చిన పురుషోత్తముడవయ్యా! నీ పునర్వసు నక్షత్రము నందు పుట్టి, నీ 'శ్రీరామ' నామం పేరిడినందువల్లనే, నీ శుద్ధపర బ్రహ్మ తత్వము తెలిపిన వ్యాసకృత **అధ్యాత్మ రామాయణం** తెనుగించకలిగితిని. సీతాదేవి పాలిటి చింతామణి, కలడన్న వారి పాలిట కరుణ మూర్తిగా వెలయు శ్రీరామ చంద్ర సాక్షాత్కరము ప్రసాదించు దివ్యకథ నాచే తెలుగున వివరింపచేసితివి. ఆ రాముని విభవాన్ని ఆయన నోటి మూలంగానే వినిపింప చేసిన వ్యాస మునీంద్రుని కవనాచాతుర్యం వర్ణనాతీతం. పరమేశ్వరుడు పార్వతీ మాతకు వివరించిన శ్రీరామ తత్త్వ మహిమే ఈ అధ్యాత్మ రామాయణం, *దీనిని అత్యంత సులభ శైలిలో విద్యావిశారద గోటేటి శ్రీ రామారావు అనువదించిన తీరు ఎన్నో దేశాల వారిని అలరించింది. పండితుల్ని, పీఠాధిపతుల దీవెనలందుకున్నది.*

విజయదుర్గా పీఠాధిపతులు శ్రీ శ్రీ వెదురుపాక గాడ్‌గారి వెన్నంటిన ప్రోత్సాహ ఫలితమే ఈ గ్రంథం.

పదుల కొద్దీ ప్రతులను క్రయం చేసి ఇంటింటా 'రామకథ' ను వినిపించండి. రామకథాసారమైన 'రామాయణము' వంటబట్టించుకుంటే తోటి మనుష్యులనే కాదు సరికదా, పశువులు పక్షులు, చెట్లూ చేమల పైన కూడా ప్రేమభావాన్ని పెంచుకుంటారని సెలవిచ్చారు భగవాన్ సత్యసాయి.

కొన్ని లక్షల సంవత్సరముల క్రితము వాల్మీకి మహర్షి "గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మజ్ఞుడు కృతజ్ఞత కలిగినవాడు, సత్యవాక్కు కలిగినవాడు, దృఢవ్రతుడు, సదాచారసంపన్నుడు, సర్వభూతములకు హితము కూర్చేవాడు, విద్వాంసుడు, సర్వకార్య దురంధరుడు, తన దర్శనముచే అందరికి ఆనందము కూర్చువాడు, ఆత్మబంధువు, క్రోధమును జయించినవాడు, అసూయలేనివాడు, కోపమును జయించినను కుపితుడు అయినచో, దేవాసురులనైన భయకంపితులను చేయువాడు అయిన వాడెవ్వడైన ఈ లోకమునందున్నాడా! అని నారద మహామునిని ప్రశ్నించగా – అప్పుడు నారదమహర్షి ఇట్టి గుణము లన్నియు కలిసివుండు అట్టివాడు ఇక్ష్వాకువంశస్థుడైన "శ్రీరాముడు" అయోధ్యనేలే దశరథ మహారాజు తనయుడు, మహావీరుడు, స్థితిమంతుడు, బుద్ధిమంతుడు, నీతిమంతుడు, శ్రీమంతుడు, శత్రునిబర్హణుడు, వీపులాంశుడు, మహాభాగుడు, కంబుగ్రీవుడు, మహామహుడు, మహోశ్వాసుడు, గూఢచిత్తుడు, అరిందుడు, అజానుబాహుడు, సులాలటం కలవాడు, సువిక్రముడు, స్నిగ్ధవర్ణుడు, ప్రతాపవంతుడు, విశాలాక్షుడు, శుభలక్షణములు కలవాడు, ధర్మజ్ఞుడు, సత్యసంధుడు, ప్రజల హితము కోరువాడు, యశస్వి, జ్ఞానసంపన్నుడు, ప్రజాపతులతో సమానమైనవాడు, జీవలోకాలను రక్షించువాడు, ధర్మజ్ఞుడు, రక్షించేవాడు, వేదవేదాంగాలతోబాటు ధనుర్వేదాలలో నిష్ఠగలవాడు, సర్వ శాస్త్రతత్వజ్ఞుడు, శృతిమాన్, ప్రతిభావాన్, సర్వలోక ప్రియుడు, సాధువు, విచక్షణుడు. ఇట్టి లక్షణములుగల వాడిని ఆర్యుడు అని పిలుచుట సత్సాంప్రదాయము. ఆర్యుడు భారతీయుడు. భారతీయుడునగా వెలుగునందు, సంస్కారమునందు విపరీతమైన ఇష్టము కలిగినవాడు. ఇట్టి సద్గుణ సంపన్నులను స్మరించినచో సంస్కారము పెరిగి ఆర్యుడనిపించుకొనును. భారతీయుడగును. మన సంస్కృతి అటువంటి ఉన్నతమైన సంస్కృతి.

సకల ధర్మపరుడైన శ్రీరాముడే పురుషోత్తముడు, సాక్షాత్ శ్రీమన్నారాయణుడు. అష్టాదస పురాణాలు రచించిన వ్యాసమహర్షి విరచితమైన అపూర్వమైన అధ్యాత్మ రామాయణమును చదివి గ్రహించండి. ఇంత ఘన చరిత్ర కలిగిన శ్రీరాముడే శ్రీ వేంకటాద్రివిభుడు, వేంకటాద్రి సమస్థానం నాస్తి కించన పృధ్వి అన్నది వాస్తవం!